క్లుప్తంగా

ఎన్నిక



వినోద్, మహేందర్

దేవరుప్పుల: మండలంలోని పొట్టిగుట్టతండాలో కాంగ్రెస్ యూత్ కమిటీ అధ్యక్ష, ఉపాధ్యక్షుడుగా జాటోత్ వినోద్, ధరావత్ మహేందర్ ఏకగ్రీవంగా ఎన్నికై నట్లు ఆ విభాగం మండల అధ్యక్షుడు బోనగిరి యాకస్వామి తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రజావ్యతిరేక పాలన కొనసాగిస్తున్న బీఆర్ఎస్‌కు ప్రజలు చరమగీతం పాడేలా కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని సూచించారు. గ్రామ కమిటీ అధ్యక్షుడు నరసింహ, మాజీ ఎంపీటీసీ వీర్యా నాయక్ పాల్గొన్నారు.

పరామర్శ



బచ్చన్నపేట: మండలంలోని కొడవటూర్ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు గంగం సతీష్‌రెడ్డి తండ్రి రాంరెడ్డి(70) బుధవారం మృతి చెందాడు. కాగా, పలువురు నాయకులు గ్రామానికి చేరుకొని రాంరెడ్డి మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఎమ్మెల్యే, ఆర్టీసీ చైర్మన్ ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, రైతుబంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఇర్రి రమణారెడ్డి, నాయకులు తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం



కొన్నె గ్రామానికి చెందిన చెక్క లక్ష్మయ్య మృతి చెందాడు. కాగా, బాధిత కుటుంబ సభ్యులను గ్రామ నాయకుడు కోడూరి శివకుమార్‌గౌడ్ పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం బుధవారం అందజేశారు. అదే గ్రామానికి చెందిన యాట చెంద్రయ్య పాడి గేదె మృతి చెందగా బాధిత రైతుకు రూ.2వేల ఆర్థికసాయం అందజేశారు. నాయకులు రామచంద్రం, కనుకయ్య, వెంకటయ్య, శ్రీనివాస్, ఇస్తారి, లక్ష్మణ్‌గౌడ్, రామాంజనేయులు, సిద్దిరాములు, భరత్ పాల్గొన్నారు.

జీవీఆర్ గెలుపునకు కృషి



చిల్పూరు: బీజేపీ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ మంత్రి గుండె విజయరామారావు గెలుపునకు కృషిచేస్తామని పార్టీ మండల అధ్యక్షుడు పెండ్యాల దిలీప్ అన్నారు. బుధవారం మండల నాయకులు జీవీఆర్‌ను కలిసిన అనంతరం మాట్లాడారు. తెలంగాణలో నేటికి కేంద్రం నుంచి వచ్చిన నిధులతోనే అభివృద్ధి జరుగుతుందని, మరింత అభివృద్ధి చెందాలంటే బీజేపీని గెలిపించాలని కోరారు. నియోజకవర్గంలో జీవీఆర్ గెలుపునకు ఇంటింటి ప్రచారం చేపడతామన్నారు. సాదం భీమన్న, జక్కుల లింగయ్య, సాదం రామరాజు, గద్ద నాగరాజు, పోలు రమేష్, మహేందర్, ముత్తయ్య, మణికంఠ, ప్రశాంత్, గాలి రాజు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తాం..



దేవరుప్పుల: బీఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం పాటుపడిన బాధిత కుటుంబాలకు దయాకర్‌రావు సారథ్యంలో అండగా నిలుస్తామని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఉషాదయాకర్‌రావు అన్నారు. బుధవారం మండలంలోని ధర్మాపురంలో శీల వీరయ్య, అప్పిరెడ్డిపల్లిలో కొంగరి వజ్రమ్మ మృతి చెందగా బాధితకుటుంబాలను ఆమె పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయాకర్, మండల సమన్వయకర్త పల్ల సుందర్‌రామిరెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కృష్ణమూర్తి, సర్పంచ్‌లు బజ్జూరి అశోక్, పులిగిళ్ల సుధాకర్, ఎంపీటీసీ ఉపేందర్, పీఏసీఎస్ డైరెక్టర్ ఇరుకుల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన దేవీ నవరాత్రోత్సవాలు



జనగామ: అమ్మవారి ఊరేగింపు



బచ్చన్నపేటలో..

జనగామ: పాతబీటు బజార్‌లో శ్రీగణేశ్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తొమ్మిది రోజుల పాటు నిర్వహించిన దేవీ నవరాత్రోత్సవాలు బుధవారంతో ముగిశాయి. దుర్గామాతకు నవరాత్రులు ప్రత్యేక పూజలు, అలంకరణ చేసిన భక్తులు చివరి రోజు భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా విగ్రహాన్ని తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. వాడవాడలా భక్తులు మంగళహారతులతో స్వాగతం పలికారు.

బచ్చన్నపేట: మండలంలోని పలుగ్రామాల్లో నెలకొల్పిన దుర్గామాత విగ్రహాలను బుధవారం రాత్రి ఘనంగా నిమజ్జనం చేశారు. దుర్గామాతను వివిధ రూపాల్లో అలంకరించి భక్తులు, గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేశారు. నవరాత్రులు ముగియగానే చెరువుల్లో దుర్గామాత విగ్రహాలను నిమజ్జనం చేశారు. దేవత చీరలను వేలం వేయగా పలువురు భక్తులు దక్కించుకున్నారు.

విజయవంతం చేయండి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

జఫర్‌గఢ్: నవంబర్ 7న హైదరాబాద్‌లో నిర్వహించనున్న విశ్వరూపం మహా పాదయాత్రను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జ్ అరూరి శ్రీను పిలుపునిచ్చారు. ఈ మేరకు సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు విశ్వరూపం మహా పాదయాత్ర కరపత్రాలను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు. ఎస్సీ వర్గీకరణ ద్వారానే మాదిగలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తారన్నారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రడపాక అదాం, నాయకులు గాదెపాక మహేందర్, అబ్రహం, బొందుగుల ప్రేమ్‌కుమార్, అమర్, శ్రావణ్ పాల్గొన్నారు.

ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తా..

స్టేషన్‌ఘన్‌పూర్: బీజేపీ ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా ఉన్న తనను కాదని మరొకరికి పార్టీ టికెట్ ఇచ్చిందని, దీనిని అవమానంగా భావిస్తున్నానని, ఘన్‌పూర్ అసెంబ్లీ స్థానం నుంచి స్వంతత్ర్య అభ్యర్థిగా పోటీ చేస్తానని పార్టీ రాష్ట్ర నాయకుడు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు అన్నారు. డివిజన్ కేంద్రంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2018 ఎన్నికల్లో బీజేపీ నుంచి పోటీ చేసి ఓటమి పాలైనప్పటికీ నియోజకవర్గంలో తిరుగుతూ పార్టీ శ్రేణులకు, ప్రజలకు అందుబాటులో ఉన్నానన్నారు. ప్రస్తుతం తనకే టికెట్ వస్తుందని ఆశించానని, అయితే నీతి, నిజాయితీ, క్రమశిక్షణగా పనిచేసిన తనను మోసం చేశారన్నారు. అందుకే రానున్న ఎన్నికల్లో ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం



మాట్లాడుతున్న ఎంపీపీ జ్యోతి

కొడకండ్ల: సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం జరిగింది. బుధవారం ఎంపీపీ జ్యోతి అధ్యక్షతన నిర్వహించిన సమావేశం ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఎలాంటి తీర్మానాలు లేకుండా వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సమీక్షను నిర్వహించి ముగించారు. స్థానికంగా ఉన్నటువంటి ఆర్టీసీ స్థలాన్ని పరిరక్షించేందు కోసం ప్రహరీ నిర్మించడంపై మండల కోఆప్షన్ సభ్యుడు నసీరుద్దీన్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. సాయంత్రం 5గంటల ప్రాంతంలో జనగామకు బస్సు సౌకర్యం కల్పించాలని సభ్యులు కోరారు. సమావేశంలో వైస్ ఎంపీపీ వీరసోములు, ఎంపీడీఓ పరవస్తు శేషాద్రి సూరి, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీ, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్ కుటుంబానికి చేయూత



పాలకుర్తి టౌన్: మండలంలోని మంచుప్పులకు చెందిన ఫొటోగ్రాపర్ కాకర్ల రమేష్ తల్లి వెంకటమ్మ ఇటీవల మృతి చెందింది. బుధవారం మండల ఫొటో గ్రాఫర్ల సంఘం మండల అధ్యక్షుడు జీడీ సంజయ్ ఆధ్వర్యంలో ఫొటోగ్రాఫర్ల యూనియన్ తరఫున రూ. 13వేలు ఆర్థికసాయం కమిటీ సభ్యుడు రమేష్‌కు అందజేశారు. సంఘం నాయకులు బొమ్మగాని ప్రదీప్, వర్ధమను శ్రీను, గజ్జి రాజు, నరేష్, శేఖర్ పాల్గొన్నారు.

కడియం గెలుపునకు కృషి చేయాలి



ప్రచార సామగ్రి పంపిణీ చేస్తున్న శ్రీధర్‌రావు

చిల్పూరు: బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి గెలుపునకు క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు కృషిచేయాలని చిల్పూరు ఆలయ చైర్మన్, క్లస్టర్–4 ఇన్‌చార్జ్ పొట్లపల్లి శ్రీధర్‌రావు పిలుపునిచ్చారు. మండలంలోని పల్లగుట్టలో బుధవారం కృష్ణాజీగూడెం, ఫతేపూర్, గార్లగడ్డతండాలకు సంబంధించిన పార్టీ ప్రచార సామగ్రిని ఆయా గ్రామాల క్లస్టర్ ఇన్‌చార్జ్‌లకు పంపిణీ చేశారు. ఎంపీటీసీ సాదం నర్సింహులు, నాయకులు చిర్ర నాగరాజు, బాసెట్టి జయప్రకాష్, రత్నాకర్‌రెడ్డి, బొట్టు చేరాలు, ఆనందం, గుర్రం యాదగిరితదితరులు పాల్గొన్నారు. మల్కాపూర్‌లో కడియం గెలుపు కోసం ప్రతీ ఒక్కరూ పాటుపడాలని సర్పంచ్ కొంగరి రవి, ఉప సర్పంచ్ బబ్బుల వంశీ అన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు తెలియజేస్తూ బీఆర్ఎస్‌ను గెలిపించుకుందామని తెలిపారు. మాదవరెడ్డి, రవీందర్‌రెడ్డి ఉన్నారు.

బాసటగా నిలిచిన బాల్యమిత్రులు



స్నేహితురాలి కుటుంబసభ్యులతో బాల్యమిత్రులు

దేవరుప్పుల: మండలంలోని కామారెడ్డిగూడెం హైస్కూల్ 2006–07 బ్యాచ్‌కు చెందిన స్నేహితురాలు శోభారాణి ఇటీవల మృతి చెందింది. కాగా, బుధవారం ఆమె కూతురును బాల్యమిత్రులు కలిసి రూ.50 వేల ఆర్థిక సాయాన్ని అందించి బాసటగా నిలిచారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు చంద్రకళ, బాల్యమిత్రులు కోనేటి యాకస్వామి, బూరుగు ప్రవీణ్, గంగాపురం హరీష్, బోనగిరి రాధిక, సోమేశ్వరీ, రజిత,లక్ష్మీ, శ్రీనివాస్, పరుశరాములు, నర్సింగ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల అధికారుల తనిఖీ

లింగాలఘణపురం: మండలంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలపై బుధవారం ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం తనిఖీలు నిర్వహించారు. మండలంలోని వడిచర్ల, నెల్లుట్ల, లింగాలఘణపురం, బండ్లగూడెం, గుమ్మడవెల్లి, సిరిపురం గ్రామాల్లో సెంటర్ ఫర్ అర్బన్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 20 రోజులుగా నిర్వహిస్తున్న కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలను స్క్వాడ్ టీం లీడర్ కరుణాకర్ ఆధ్వర్యంలో తనిఖీలు చేసి శిక్షణ కేంద్రాల నిర్వహణ ఎవరి ఆధ్వర్యంలో జరుగుతుందనే వివరాలను తెలుసుకున్నారు. ఈ విషయంపై ఫ్లయింగ్ స్క్వాడ్ టీం లీడర్ కరుణాకర్‌ను వివరణ కోరగా మండలంలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకొనేందుకు తనిఖీలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా కుట్టు శిక్షణ కేంద్రాల నిర్వాహకులకు అనుమతి ఉందా లేదా అనే విషయాలను తెలుసుకొని అనుమతి తీసుకోవాలని చెప్పినట్లు వివరించారు. ఎలాంటి రాజకీయ నాయకుల ఫొటోలు ఇతర పేర్లు ఉండొద్దని సూచించారు.

పేదల పక్షపాతి కాంగ్రెస్ పార్టీ



స్టేషన్‌ఘన్‌పూర్: కాంగ్రెస్‌లో చేరిన నాయకులతో ఇందిర



కొడకండ్ల: కాంగ్రెస్‌లో చేరిన వారితో ఝాన్సీరెడ్డి

స్టేషన్‌ఘన్‌పూర్: మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ పేదల పక్షపాతియని, కాంగ్రెస్ పార్టీ ద్వారానే అభివృద్ధి సాధ్యమని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ ఘన్‌పూర్ అభ్యర్థి సింగపురం ఇందిర అన్నారు. డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సింగపురం ఇందిర సమక్షంలో వివిధ పార్టీల నుంచి కోమటిగూడెం, శివునిపల్లి గ్రామాల నుంచి పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

కాంగ్రెస్‌లో చేరిక

జఫర్‌గఢ్: మండలంలోని సాగరం సర్పంచ్ గాదె ప్రవీణ్‌రెడ్డి వార్డు సభ్యులతో కలిసి కాంగ్రెస్ నియోజకవర్గ అభ్యర్థి సింగపురం ఇందిర సమక్షంలో ఘన్‌పూర్‌లోని పార్టీ కార్యాలయంలో బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.

కొడకండ్ల: మోసపూరిత బీఆర్ఎస్ పార్టీకి అసెంబ్లీ ఎన్నికల్లో గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. మండలంలోని చెరువుముందు తండా, రేగులతండా, రేగుల, నర్సింగాపురం, మొండ్రాయి, రామవరం గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఝాన్సీరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.

పాలకుర్తి టౌన్: విస్నూర్ హరిజన కాలనీకి చెందిన బీఆర్ఎస్‌కి చెందని 30 మంది నాయకులు మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాపాక సత్యనారయణ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.

కాంగ్రెస్‌తోనే సంక్షేమ పాలన

రఘునాథపల్లి: బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు మోసపోయారని, కాంగ్రెస్‌తోనే సంక్షేమ పాలన సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ జెడ్పీటీసీ లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఇబ్రహీంపూర్‌లో ఆయన పార్టీ నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీ అమలు చేయబోయే ఆరు గ్యారంటీ స్కీంలపై ఇంటింటా కరపత్రాలతో ప్రచారం నిర్వహించారు.

కాంగ్రెస్ గెలుపు ఖాయం

నర్మెట: అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగిస్తుందని, జనగామ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అత్యధిక మెజార్టీ సాధిస్తారని పార్టీ జిల్లా కార్యదర్శి గంగం నర్సింహారెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు అవగాహనకల్పించే కార్యక్రమంలో భాగంగా మండలంలోని గండిరామారంలో నూతనంగా నిర్మించిన దుర్గామాత ఆలయంలో పూజలు నిర్వహించి ఇంటింటా ప్రచారం చేపట్టారు.

చిల్పూరు: ఆరు గ్యారంటీ పథకాలే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదిస్తాయని పార్టీ జిల్లా నాయకుడు మాదిరెడ్డి యశ్వంత్‌రెడ్డి అన్నారు. మల్కాపూర్‌లో గ్రామ అధ్యక్షుడు నారాయణరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

కేంద్ర బలగాల కవాతు



కవాతులో పాల్గొన్న డీసీపీ సీతారాం , పోలీసులు

బచ్చన్నపేట: నవంబర్ నెలలో రాష్ట్రంలో జరుగనున్న శాసన సభ ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రంలో బుధవారం కేంద్ర బలగాలు కవాతు నిర్వహించాయి. పోలీస్ స్టేషన్ నుంచి జాతీయ జెండాను పట్టుకొని మండల కేంద్రంలోని పలు వీధుల గుండా తిరుగుతూ ప్రధాన చౌరస్తా మీదుగా డప్పు చప్పుళ్లతో తిరిగి పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నాయి. జనగామ డీసీపీ సీతారాం నేతృత్వంలో ఏసీపీ దేవేందర్‌రెడ్డి, నర్మెట సీఐ సాయిరమణ ఆధ్వర్యంలో కవాతు నిర్వహించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించి ఓటు వచ్చిన వారికి వేసుకునే స్వేచ్ఛ హక్కు ఓటరుకు ఉందని తెలపడానికి ఈ కవాతు దోహదపడుతుందని, ఎన్నికల వరకు మళ్లీ పలు చోట్ల కేంద్ర బలగాల చేత కవాతు నిర్వహిస్తామని డీసీపీ సీతారాం తెలిపారు. బీఎస్ఎఫ్ అసిస్టెంట్ కమిషనర్ మన్వేందర్ సింగ్, ఏఆర్ స్పెషల్, బీఎస్ఎఫ్, కేంద్ర బలగాలు, సివిల్ పోలీసులు పాల్గొన్నారు.

నేటి నుంచి పాఠశాలల పునఃప్రారంభం

జనగామ రూరల్: సద్దుల బతుకమ్మ, దసరా పండుగకు ప్రభుత్వం ఈ నెల 12 నుంచి 25 తేదీ వరకు పాఠశాలలకు సెలవు ప్రకటించిన విషయం విధితమే. కాగా నేటి నుంచి (గురువారం) పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. విద్యార్థుల చదువు, భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని తల్లిదండ్రులు పాఠశాలలకు పంపాలని హెచ్ఎంలు, పాఠశాలల యాజమాన్యాలు కోరారు.

అభినందన

కేయూ క్యాంపస్: చైనాలోని హాంగౌట్జ్ నగరంలో ఈనెల 22నుంచి 28వ తేదీ వరకు నిర్వహించిన ఆసియా పారా క్రీడల్లో కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలోని అనుబంధ కళాశాల సమత డిగ్రీ, పీజీ కళాశాల పూర్వ విద్యార్థిని జీ.వంజి దీప్తి.. మహిళల 400ల మీటర్ల పరుగు పందేన్ని 56.69 సెకన్లలో పూర్తిచేసి రికార్డును సృష్టించింది. టీ20 క్యాటగిరీలో బంగారు పతకం సాధించింది. ఈమేరకు వంజిదీప్తిని కేయూ వీసీ ప్రొఫెసర్ తాటికొండ రమేష్, అధ్యాపకులు బుధవారం అభినందించారు.

కురుమలకు ఎమ్మెల్యే టికెట్లు కేటాయించాలి



బచ్చన్నపేట: రాష్ట్రంలో అధిక శాతం జనాభా ఉన్న కురుమలకు అన్ని పార్టీలు ఎమ్మెల్యే టికెట్లు కేటాయించాలని కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షుడు గొరిగె నర్సింహ తెలిపారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని అసెంబ్లీ ఎదుట ఉన్న అమరవీరుల స్తూపం వద్ద బుధవారం నిరసన తెలిపారు. కురుమలకు పెద్దపీట వేస్తున్నామని చెబుతూ బీజేపీ ఒక్క ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వకపోవడం దారుణమన్నారు. కురుమలకు టికెట్ ఇవ్వకుంటే బీజేపీ సభల్లో నల్ల జెండాలతో నిరసన తెలుపుతామన్నారు. సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మహేందర్, రాష్ట్ర కార్యదర్శి రమేష్, జిల్లా అధ్యక్షుడు శ్రీశైలం, రాజ్‌కుమార్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, సత్యం, సోమయ్య, సాయికుమార్, రాజ్, సాయికుమార్, శ్రీశైలం, సాయిరాం, బన్నీ ఉన్నారు.

చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు



చల్లా వాహనాన్ని తనిఖీ చేస్తున్న పోలీసులు

జనగామ రూరల్: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బుధవారం పెంబర్తి చెక్ పోస్ట్ వద్ద ఏసీపీ దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు పలు వాహనాలను తనిఖీ చేశారు. ఇందులో భాగంగా పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వాహనం తనిఖీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్సైలు, బీఎస్ఎఫ్ బలగాలు పాల్గొన్నారు.

'కేసీఆర్ పరిపాలనకు తిరుగులేదు'



ఎర్రబెల్లి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ కార్యకర్తలు

దేవరుప్పుల: తెలంగాణలో సీఎం కేసీఆర్ పరిపాలనకు ఇక తిరుగులేదని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. బుధవారం పాలకుర్తి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎర్రబెల్లి సమక్షంలో లక్ష్మణ్‌తండా, మొండిచింతతండా, కామారెడ్డిగూడేనికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. తండాలకు స్వరాజ్యం ఇచ్చిన కేసీఆర్ మేలును గిరిజనులు మరువద్దన్నారు. పార్టీలో చేరిన వారిలో భాస్కర్, లింగ్యా, రెడ్యా, సునీత, విజయ, కవిత, సునీత, సామ్లా, నాజి, లక్ష్మీ, జ్యోతి, సరిత, హేమ్లా తదితరులు ఉన్నారు. అలాగే కామారెడ్డిగూడెంకు చెందిన మాతంగి నరేష్, సురేష్,నర్సయ్య, చంద్రయ్య, చెన్నమ్మ, కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, బీఆర్ఎస్ మండల సమన్వయకర్త పల్లా సుందర్ రాంరెడ్డి, చింత రవి, గ్రామ ఇన్‌చార్జ్ ఈదునూరి నర్సింహారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు జహిందర్‌నాయక్, మంక్తానాయక్ , సైదులు పాల్గొన్నారు.

దుర్గమ్మగుడి నిర్మాణానికి భూమిపూజ



భూమిపూజలో సర్పంచ్ తదితరులు

నర్మెట: మండలంలోని వెల్దండలో నిర్మించనున్న దుర్గామాత ఆలయానికి సర్పంచ్ నర్రా వెంకటరమణారెడ్డి గ్రామస్తులతో కలిసి బుధవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మహిళలు బిందెలతో తెచ్చిన నీటితో పురోహితుడు స్థలశుద్ధి చేసి శిలకు పంచామృతాభిషేకాలు నిర్వహించారు. ఉగాది నాటికి ఆలయ నిర్మాణం పూర్తి అవుతుందని కమిటీ సభ్యులు తెలిపారు. వైస్ ఎంపీపీ మంకెన ఆగిరెడ్డి, కొంపెల్లి భాస్కర్, భూపాల్ రెడ్డి, వంగ రవి, అవినాష్, ప్రజలు పాల్గొన్నారు.

గ్రంథాలయంతో విజ్ఞానాన్ని పెంచుకోవాలి



నివాళులర్పిస్తున్న కళా వేదిక సభ్యులు

పాలకుర్తి టౌన్: విద్యార్థులు, యువకులు గ్రంథాలయాన్ని ఉపయోగించుకొని విజ్ఞానాన్ని పెంచుకోవాలని పోతన సాహిత్య కళావేదిక అధ్యక్షుడు మన్యపు భుజేందర్, గ్రంథపాలకుడు దేవసాని ఉపేందర్ అన్నారు. బుధవారం మండలంలోని బమ్మెరలో పోతన గ్రామ గ్రంథాలయ తృతీయ వార్షికోత్సవం పురస్కరించుకొని పోతన చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సురేష్, వీరభద్రయ్య, మహంకాళి, భిక్షపతి, సురేష్, సందీప్, బంటి తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా గుంత



జనగామ రూరల్: పట్టణంలోని జనగామ–హైదరాబాద్ రహదారిలోని దేవి థియేటర్ సమీపంలో కల్వర్టుపై పెద్ద గుంత ఏర్పడి ప్రమాదకరంగా మారింది. గతంలో కల్వర్టుపై ఏర్పడిన గుంతకు మున్సిపల్ కమిషనర్ మరమ్మతు పనులు చేయించారు. అయితే వారం క్రితం పూడ్చిన గుంత పక్కనే మరో పెద్ద గుంత పడింది. దీంతో రాత్రి వేళల్లో ద్విచక్ర వాహనదారులు గుంతతో ఇబ్బందులు పడుతున్నారు. భారీ వాహనాలు వస్తే ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయి. తక్షణమే అధికారులు స్పందించి గుంతను పూడ్చివేయాలని వాహనదారులు కోరుతున్నారు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు

తొర్రూరు రూరల్: ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై జగదీష్ హెచ్చరించారు. బుధవారం మండలంలోని చీకటాయపాలెం గ్రామంలో బీఆర్ఎస్ ప్రచార రథాన్ని కొంత మంది యువకులు మద్యం మత్తులో అడ్డుకొని, డ్రైవర్‌తో గొడవకు దిగారు. ప్రచారం రథం డ్రైవర్ ఫిర్యాదు మేరకు యువకులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నాడు.

కాంగ్రెస్ గెలుపే లక్ష్యం

పెద్దవంగర: అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రానికి చెందిన ఎడ్ల ఉపేంద్ర అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ టీపీసీసీ సభ్యులు కేతిరెడ్డి నిరంజన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, మండల ఇన్‌చార్జ్ విజయ్‌పాల్ రెడ్డి, ఉపాధ్యక్షుడు రంగు మురళి గౌడ్ పాల్గొన్నారు.